# జీవుని ప్రార్థన

జీవించుట యనునది ప్రకృతి సహజముగ జీవించుచు
బాధ్యతతో ఆహ్లాదకరముగ మలచుకొనుట,
మరియు తనకు తానే దౌష్ట్యమును విరోధించుట;
బాధ్యాతతో కూడిన ఆహ్లాదకరమైన జీవితమును
యేది పరిపూర్ణము చేయునో- అదియే ధర్మము.
ధర్మము అనునది గురువు యందు వ్యక్తమగును,
గురువు ఉపదేశము పొందిన వారు, వారినే అనుసరింతురు;
గురువును అనుసరించువారు తమ
గుణములు సంస్కరించు కొనగలరు;
సంస్కరింపబడిన గుణము నందు అవి
ఐకమత్యమును జనింపజేయును;
ఐకమత్యము బలమును ఆహ్వానించును;
బలము, త్యాగమును, పరిపూర్ణ ఎదుగుదలను కలుగజేయును.
మరియు ఔన్నత్యము అన్ని విధముల
ధృఢమైన ఆలోచనలు కలుగజేయును;
ధృఢమైన ఆలోచనల వలన పరిపూర్ణమైన
తలంపులు స్వాధీనమగును.
మరియు ధృఢమైన ఆలోచలు,
సంపూర్ణతా భావనను  కలుగ జేయును,
వాంఛలను సంపూర్ణముగా విధ్వంసము చేయును.
అదియే సర్వశ్రేష్ఠమైన భగవంతుని
తెలుసుకొనుటకు మేలుకొలుపు అగును.

-శ్రీ శ్రీ ఠాకూర్